# ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 24, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం





# సిండి 'కేట్ గాళ్ళు'

## అక్రమ సంపాదన కోసం బెల్ట్ దందా...

- ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు
- కిరాణా షాపుల్లోనూ  కావాల్సిన బ్రాండ్లు..
- చోద్యం చూస్తున్న అధికారులు...
- ప్రైవేట్ సైన్యంతో బెల్ట్ దుకాణాలపై రైడింగ్
- రోడ్డు పక్కన వైన్ షాపులు





2 లో..

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

రూరల్  మండలంలో బెల్టుషాపులకు అడ్డుగోలుగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్ముతూ అందినకాడికి దండుకుంటున్నారు. పోటీపడి వైన్‌షాపులను దక్కించుకున్న వ్యాపారులు దానిని తిరిగి రాబట్టుకునేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలి



2 లో..



# బిఆర్ఎస్ నేత కుమారుడి దాష్టికం

- ప్రేమించాను పెళ్లి చేసుకుంటానని చెప్పి గర్భవతిని చేసి మోసం
- పెళ్లి జరిపిస్తామని చెప్పి గర్భాన్ని విచ్ఛిన్నం చేసిన యువకుడి తల్లిదండ్రులు
- చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి
- యువకుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలింపు



2 లో..

# సిండి 'కేటు గాళ్లు'



క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మద్యం వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. మండలంలోని ఐదు వైన్ షాపుల యజమానులు సిండికేట్ అక్రమ సంపాదనే లక్ష్యంగా వ్యాపారం చేస్తున్నారు. బెల్టుషాపుల నిర్వాహకులపై ఏమైనా అనుమానం వస్తే ప్రైవేట్ సైన్యం పేరిట రైడింగ్ చేస్తూ నానా హంగామ సృష్టిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. వారి తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మందు మొత్తం బెల్ట్ షాపులకే..

**ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు అమ్మకాలు**

మండలంలోని వైన్ షాపుల యజమానులు బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకు అధిక ప్రయారిటీ ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కస్టమర్లకు నేరుగా మందు అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది అదే బెల్ట్ షాపులకు అమ్మితే ఎమ్మార్పీకి మించి వసూళ్లు చేయవచ్చనే ఉద్దేశంతో వైన్ షాపుల నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు. వైన్‌షాపుల్లో మామూలుగా చీప్ క్వాటర్ మందు ఉంచి, బెల్ట్‌షాపు నిర్వాహకులతో ఒప్పందం ఏర్పరచుకొని డిమాండ్ ఉన్న బ్రాండ్ల మందు బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. పేరున్న బ్రాండ్ల క్వాటర్, బీరు ఒక్కో సీసాపై రూ.15నుంచి రూ.20కు ఎక్కువ అదనంగా అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ నిర్వాహకులు మరో రూ.20 నుంచి రూ.40కు అధికంగా జోడించి మందుబాబుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. వైన్ షాపులకు వచ్చే మద్యంప్రియులకు మాత్రం అడిగిన బ్రాండ్ లేదంటూ.. ఇతర బ్రాండ్లకు చెందిన సీసాలు అంటగడుతున్నారు. దీంతో వైన్ షాప్ సిబ్బందికి మద్యం ప్రియుల మధ్య గొడవలు జరిగి, ఆ గొడవలు కాస్త పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన సందర్భాలు అనేకం.

**కిరాణా షాపులోను కావలసిన బ్రాండ్లు**

రూరల్ మండలంలో ఐదు వైన్ షాపులకు గానూ సుమారు ఎనిమిది వందల నుంచి తొమ్మిది వందల వరకు బెల్ట్‌షాపులు ఉన్నాయంటే వారి అక్రమ మద్యం వ్యాపారాన్ని ఏరీతిలో సాగిస్తున్నారో అర్థమవుతుంది. పేరుకే కిరాణా షాపులు లోపల వారు అమ్మేది మందే. బయటకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ, లోపల మాత్రం మద్యం వ్యాపారం యథేచ్ఛగా సాగిస్తున్నారు. వైన్స్ షాపుల యజమానులతో ఒప్పంద పత్రం రాసుకొని, సొంత ఇళ్లల్లో పెద్ద పెద్ద ఫ్రిడ్జ్‌లు పెట్టి అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. బెల్ట్‌షాపుల ఇండ్ల మధ్య ఉండటంతో మద్యం మత్తులో మందుబాబులు గొడవలు పడుతూ, అర్ధరాత్రి వరకు గందరగోళ వాతావరణం సృష్టిస్తున్నారని తెలుస్తున్నది.

**ప్రైవేట్ సైన్యంతో బెల్ట్ దుకాణాలపై రైడింగ్**

అక్రమ మద్యం వ్యాపారాలపై ఆబ్కారీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేయాలి సిండికేట్ అయిన వైన్ షాపుల యజమానులు యూనిఫామ్ లేని ప్రత్యేక ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసుకున్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై అనుమానం వచ్చిందంటే, యూనిఫామ్ లేని ఆ ప్రైవేట్ సైన్యం రంగంలో దిగుతుంది. ఇంట్లో మహిళలు, యువతులు, చిన్న పిల్లలు ఉన్నా సరే నేరుగా ఇండ్లల్లో చొరబడి రైడింగ్ పేరిట దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. దీనిపై పలువురు బాధితులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన సందర్భాలు మండలంలో వెలుగు చూశాయి.

**రోడ్డు పక్కనే వైన్ షాపులు**

ఖమ్మం రూరల్ మండలం పరిధి మహబూబాద్ వెళ్లే రోడ్ మార్గంలో పల్లెగూడెం రెడ్డిపల్లి వద్ద వాహనాలతో రద్దీగా ఉండే ప్రదేశంలో వైన్ షాపు ఉండటం వలన ప్రమాదాలకు గురై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల యాక్సిడెంట్లో చనిపోయిన విషయం విధితమే పలువురు గ్రామ ప్రజలు మద్యం షాపులు గతంలో కాల్వకట్టపై ఉన్న షాప్ లోకి మార్చాలని ప్రజలు కోరుతున్నారు...

# ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి



**ఖమ్మం, సూర్య బ్యూరో మే 23:**
ధరణి ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల ధరణి పెండింగ్ దరఖాస్తుల సమీక్ష చేశారు. మండలాలకి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్లను ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 176 దరఖాస్తులు, 10 రిజిస్ట్రేషన్ స్లాట్ లు, ఖమ్మం అర్బన్ మండలంలో ధరణికి సంబంధించి 171, రిజిస్ట్రేషన్ స్లాట్ లు 10 పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో పరిష్కారానికి సిద్ధంగా ఉన్న 42, ఖమ్మం అర్బన్ మండలంలో 30 పిఓబీ దరఖాస్తుల ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్యంగా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు.
కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల తహసీల్దార్లు పి. రాంప్రసాద్, సిహెచ్. స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలి

ఖమ్మం (సూర్య బ్యూరో):కొత్త క్రిమినల్ చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అడిషనల్ డిజీపీ అభిలాషా బిష్ట్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా
జిల్లాల పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో అడిషనల్ డిజి అభిలాషా బిష్ట్ మాట్లాడుతూ..'భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగ్రిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్య అధినియం అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ఇప్పటికే ఆయా చట్టాలపై పోలీసు అధికారులు విడతల వారీగా హైదరాబాదులోని తెలంగాణ స్టేట్ పోలీస్ ఆకాడమీలో శిక్షణ పొందుతున్నారని అన్నారు. శిక్షణ పొందిన పోలీస్ అధికారులు జిల్లాలోని పోలీస్ సిబ్బంది మొత్తానికి విడతలు వారీగా శిక్షణ తరగతులు ఇచ్చేందుకు అవసరమైన సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.
శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే అధికారులకు కొత్త క్రిమినల్ చట్టాలలో నిర్వచనాలతో పాటు సంస్కరణలు, చేర్పులు, తొలగింపులు సవరణలు అదేవిధంగా మహిళలు పిల్లలపై నేరాలలో సంస్కరణలు, దర్యాప్తు ప్రక్రియ, ప్రథమ సమాచార నివేదిక ఫిర్యాదు మోడ్‌ల ద్వారా నేరాల నమోదు, అరెస్టు కస్టడీ, బెయిల్, శిక్షకు సంబంధించిన ప్రక్రియ, బాధితులు, ప్రకటిత నేరస్థుడు ఎలక్ట్రానిక్ సాక్ష్యం వంటి అంశాలపై పూర్తి జ్ఞానంతో సన్నద్ధం కావడం ద్వారా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సాధ్యమవుతుందన్నారు.
ఈ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ .. డివిజన్ల పరిధిలోనే పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ఆ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ , సిఐ స్వామి పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నేత కుమారుడి దాష్టికం

**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**
ప్రేమించానని పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ యువతిని ఓ బి ఆర్ ఎస్ నేత కుమారుడు లొంగ తీసుకొని గర్భవతిని చేశాడు. సదరు యువతి పెళ్లి చేసుకోవాలని నిలదీయడంతో తల్లిదండ్రులతో కలిసి ఆ యువతిని బలవంతంగా గర్భవిచ్ఛిత్తి చేశారు. ఈ దారుణమైన ఘటనపై ఖమ్మం రూరల్ మండల పోలీస్ స్టేషన్లో బుధవారం కేసు నమోదు అవ్వడంతో వెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్లు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత బొప్పి ప్రభాకర్ కుమారుడు బొప్పి సంజయ్ ఓ యువతితో గత కొంతకాలంగా ప్రేమ యానం నడిపిస్తున్నాడు. అంతేకాకుండా ఆ యువతీని పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా లొంగ తీసుకుని గర్భవతిని చేశాడు. ఈ విషయాన్ని సదరు యువతీ సంజయ్ ని పెళ్లి చేసుకోవాలని గట్టిగా నిలదీసింది. దీంతో అతను తల్లిదండ్రులకు చెప్పడంతో వారు కూడా పెళ్లి చేస్తామని చెప్పారు. కానీ పెళ్లి జరగాలంటే గర్భిణీ ఉంటే కుదరదని, దాన్ని తీపించుకుంటేనే సాధ్యమవుతుందని తల్లిదండ్రులతో ప్రోద్బలంతో నమ్మించాడు. వారి మాటలతో ఆ యువతి వారు ఇచ్చిన టాబ్లెట్లు వేసుకొని గర్భ విచ్ఛిత్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆరోగ్యం సరిగా లేకపోవడంతో తల్లిదండ్రులు ఏం



జరిగిందని యువతీని గట్టిగా మందలించారు. కాగా జరిగిన విషయం మొత్తం వారికి ఆ యువతి చెప్పడంతో యువకుడి తండ్రి బొప్పి ప్రభాకర్ను తమ కూతురిని మీ కుమారుడు వివాహం చేసుకోవాలని కోరారు. మీ అమ్మాయితో మాకు ఎటువంటి సంబంధం లేదని బొప్పి ప్రభాకర్ బెదిరిస్తూ వారిపైనే దాడికి యత్నించాడు. దీంతో తాము మోసపోయామని గుర్తించి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రాణపాయ స్థితిలో యువతి...**

గర్భవిచ్ఛిత్తి చేసుకున్న యువతి ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో ప్రాణపాయ స్థితిలో చికిత్స పొందుతుంది. వారి మాటలు నమ్మి వేసుకున్న టాబ్లెట్లు ఆ యువతి ప్రాణం మీదికి తీసుకువచ్చాయి. ఆ టాబ్లెట్లు వేసుకున్నప్పటి నుంచి బ్లీడింగ్ అవుతున్నప్పటికీ తల్లిదండ్రులకు చెప్పకుండా అంతే ఓర్చుకుంది. ఈ తతంగం పోలీస్ స్టేషన్కు చేరి ఆసుపత్రికి వెళ్లిన యువతిని పరీక్షించిన వైద్యులే ఆశ్చర్యపోయారు. మరో రోజు ఆలస్యం అయి ఉంటే ప్రాణాలే పోయి ఉండేవి అని చెప్పడం ఆ యువతి పరిస్థితిని స్పష్టం చేస్తుంది. ఇంత దాష్టికానికి ఒడిగట్టిన వారిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువకుడు, తల్లిదండ్రులు సోదరుడిపై కేసు నమోదు
తప్పు చేసిన కుమారుడికి బుద్ధి చెప్పి యువతకి న్యాయం చేయాల్సిన తల్లిదండ్రులు, అతని సోదరుడు వత్తాసు పలకడంతో వారిపై కూడా కేసు నమోదు అయింది. 1) బొప్పి సంజయ్ 2) బొప్పి ప్రభాకర్( తండ్రి),2) బొప్పి దేవమని( తల్లి ), 3) బొప్పి అజయ్( సోదరుడు) 417, 493, 420, 506, 323 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అత్యాచారానికి పాల్పడిన బొప్పి సంజయ్ను రిమాండ్కు తరలించడంతోపాటు కుటుంబ సభ్యులపై పోలీసులు విచారణ చేపట్టారు.

# ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ కుటిల రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

**రైతులను నిరుద్యోగ యువతకు మోసం చేసిన పార్టీలను నమ్మొద్దు**
**ప్రజాసేవ,ఉన్నత విద్యావంతుడైన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించండి**
**-విలేకరుల సమావేశంలో బి.జే.పి కేంద్ర మంత్రి ,రాష్ట్ర అధ్యక్షులు జీ.కిషన్ రెడ్డి**



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ, కుటిల రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి కేంద్రమంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం శ్రీశ్రీ హోటల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో బి.జే.పి సి అద్భుతం సృష్టించబోతుందని ఇప్పుడు జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమందర్ రెడ్డి విజయం సాధించబోతున్నారని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతుడు అనేక సంవత్సరాలుగా ప్రత్యక్షేత్రంలో విద్యార్థి నాయకుడిగా అఖిలభారత విద్యార్థి పరిషత్ లో పనిచేసే యువమోర్చా నాయకులుగా పనిచేసే ప్రజల మన్నులను పొందిన వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అని పేర్కొన్నారు. టిఆర్ఎస్ అధికారంలో రాగానే శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించిందని కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ డియర్ పార్టీలు నైతిక విలువలు లేకుండా ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అమలుకాని వాగ్దానాలు మోసపూరిత మాటలతో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఆ అవాగ్దానాలు విస్తరించి, రైతులను నిరుద్యోగులను మహిళలను మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తవుతున్న ఆరు గ్యారెంటీలు అమలు కావడంలేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి నిరుద్యోగ యువతను గ్రాడ్యుయేట్లను ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ పేరు పార్టీ ప్రయత్నిస్తుందని వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలో రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులకు బోనస్ ఇస్తానని దానిని దాటవేస్తున్నారని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా భారతీయ జనతా పార్టీ తన పాత్రను పోషిస్తుందని ప్రజల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవుతుందని అన్నారు. పుట్టబోతుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమ గెలిపించాలని కోరారు కార్యక్రమంలో జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్ర సహించార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మార్తి నేని ధర్మారావు, ఉప్పల శారద, టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం,దేవకీ వాసుదేవరావు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి బిఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించండి



**ఖమ్మం, సూర్య అర్బన్ న్యూస్...**

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27 న జరగనున్న ఎం.ఎల్.సి. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్ రెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ ఎం.ఎల్.సి. ఎన్నికల ఇంచార్జి గుండాల కృష్ణ కోరారు. రాకేశ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం 44, తదితర డివిజన్ల పరిధిలో నీ పట్టభద్రుల ను కలసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భ%శ%గా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రకటించిన నిరుద్యోగుల కు ఉద్యోగ కల్పన తదితర హామీలు అమలు చేయడం లో విఫలమైందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం విద్యా వంతుడైన రాకేశ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన ఆయన ను గెలిపిస్తే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుక గా వ్యవహరిస్తూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని వెల్లడించారు. దీనిని దృష్టి లో వుంచుకొని పట్టభద్రులు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,నాయకులు శీలం శెట్టి వీరభద్రం,కన్నం ప్రసన్న,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**మోడీపాలన ప్రజలకు శ్రీరామరక్ష**
**వందనం సర్పంచి దంపతులకు పార్టీ కండువా కప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

చింతకాని సూర్య మేజర్ న్యూస్:-కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు గురువారం ఖమ్మంలో జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ పాలల్లో ప్రజలందరి జీవితాలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు మోడీజీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఇన్సూరెన్స్ పథకాలు కావచ్చు ఆరోగ్య బీమా కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి పాలనలో పేద ప్రజలకు అందాల్సిన ప్రతిఫలాలు అనేకం అందించామని అది చూసే ప్రజలు ఆకర్షితులుగా మారి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు అని అన్నారు మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మళ్లీ మోడీ ప్రధానమంత్రి అవుతాడని దీంట్లో ఎలాంటి అభ్యంతరం లేదని అనుమానాలు లేవని ప్రజలకు తెలిపారు బిజెపి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా దగ్గరుండి వాటిని పరిష్కరించే బాధ్యత బిజెపి పార్టీకి తీసుకుంటదని ధైర్యం చెప్పారు అనంతరం వందనం మాజీ సర్పంచ్ కోరిపల్లి సునీత, శ్రీను దంపతులు టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని బిజెపి తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు ఆలస్యం ప్రసాద్ రామారావు కోరిపల్లి శ్రీను కొండల్ పానకాలరావు గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ మండల స్థాయి విస్తృత సమావేశం

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలో కమలాపురం గ్రామాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు ఆధ్వర్యంలో ఖమ్మం- వరంగల్ -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న బారి విజయాన్ని కాంక్షిస్తూ మండల స్థాయి విస్తృత సమావేశం కమలాపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ కో-ఆర్డినేటర్ మహమ్మద్ జావిద్, పసుపులేటి దేవేద్రం, వల్లూరి భద్రారెడ్డి,మహమ్మద్ అజ్గర్, దేవరపల్లి అనంతరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, బిక్షాల బిక్షం, చెరుకుపల్లి రాంబాబు, ధర్మ నాయక్ ,జెట్టి వినోద్, తాటికొండ రమేష్, పందిరి అంజయ్య, పిల్లుట్ల రాఘవ, బాబు రామ్ రెడ్డి, ఇలవల పుల్లారెడ్డి, సామినేని వెంకటయ్య,చిలకల రామకృష్ణ ,దమ్మలపాటి సరస్వతి, కుక్కల వెంగళరావు తదితరులు పాల్గొన్నారులి.



# చిన్నారులకు ఎంఎల్ఏ రాగామయి ఆశీర్వాదాలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించి కార్యక్రమాలకు హాజరయ్యారు. పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామం లో మడెం వెంకటేశ్వర్లు, రమాదేవి కుమార్తెలు కీర్తన,లయ, శృతిల ఓనీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే పెనుబల్లి గ్రామానికి చెందిన గోదా రమేష్, మంగతాయారు కుమార్తె ఉమా హర్షిని, కుమారుడు మణి కంఠ నూతన వస్త్రా అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, బాపిరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, రాజకుమార్, చిలక బత్తుల చెన్నారావు, వేముల కిరణ్, మల్లెల రాజ తదితరులు పాల్గొన్నారు.

# బిసి.ఎం.ఆర్.రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలి







**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

ఖమ్మం, (సూర్య బ్యూరో): సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లోని అరుణాచల శివ రైస్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్ ని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. మిల్లు సామర్థ్యం, రోజుకు ఎంత మేర ధాన్యం పట్టేది, ఎంత ధాన్యం నిల్వలు ఉన్నవి, హమాలీలు ఎంత మంది వుంది అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ లో సిఎంఆర్ క్రింద 112 ఏసికే ల రైస్ ఇవ్వాలివుండగా, ఇప్పటికి 22 ఏసికే లు అందించారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. జూన్ మాసాంతానికి లక్ష్యం మేర పూర్తిగా సిఎంఆర్ రైస్ అందించాలని, రోజుకు 6 ఎసికే లు అందించాలని కలెక్టర్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ లక్ష్యం పూర్తయ్యే వరకు ప్రైవేటు మార్కెట్ కి ఒక్క క్వింటా ఇవ్వకూడదని ఆయన అన్నారు. సామర్థ్యం మేర పూర్తిగా మిల్లు నడిపంచాలని, సరిపోను హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ అందించకుంటే నిబంధనల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, నేలకొండపల్లి తహసీల్దార్ గౌరీశంకర్, రైస్ మిల్ మేనేజింగ్ పాట్నర్ సంతోష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# కోల్ కారిడార్ ఏర్పాటు హర్షణీయం

**బి.జే.పి ఎం.పి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు.**



ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్:)సింగరేణి విస్తరించి ఉన్న నాలుగు జిల్లాలను కలుపుతూ కోల్‌కారిడార్ రైల్వేమార్గం నిర్మాణానికి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. 25 ఏండ్లుగా హామీలు, సర్వేలు, ప్రతిపాదనలు, పరిశీలనలతో కాగితాలకే పరిమితమైన రామగుండం–మణుగూరు రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసిన తరుణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ , రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతాలైన పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను కలుపుతూ కోల్‌కారిడార్ నిర్మించాలని 25 ఏండ్ల క్రితం 1999లోనే పెద్దపల్లి మండలం రాఘవాపూర్ మీదుగా మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం మీదుగా మణుగూరు వరకు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం సర్వేలు, భూ పరీక్షలు చేసి కోల్‌కారిడార్‌గా పేరు పెట్టినప్పటికీ కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలుకు నోచుకోలేదన్నారు. ప్రస్తుత భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వే కోల్ కారిడార్ ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు. మణుగూరు – రామగుండంకు నూతన బ్రాడ్ గేజ్ లైన్ ఏర్పాటు కోసం త్వరితగతిన భూసేకరణ చేపట్టాలని గెజిట్ విడుదల చేయడం జరిగిందన్నారు.

2,911 కోట్ల అంచనా వ్యయంతో మణుగూరు నుంచి రామగుండం వరకు మొత్తం 207.80 కిలోమీటర్ల వరకు రైల్వే లైన్ ఏర్పాటు కానుందని తద్వారా గూడ్స్, బొగ్గు, ప్రజా రవాణా సౌకర్యం, టూరిజంకు కీలకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

# గుజ్జల ప్రేమందర్ రెడ్డి గెలుపుకు బిజెపి ప్రచారం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పట్టభద్రుల ఎన్నికలలో నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి బిజెపి బలపరిచిన అభ్యర్థి గుజ్జల ప్రేమందర్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి పార్టీ నాయకులు ప్రచారం చేశారు. పెనుబల్లి మండల బిజెపి అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో మండలంలోని గ్రాడ్యుయేట్ ఓటర్స్ ను కలుస్తూ గుజ్జల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పూర్వ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బాణాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి. రమేష్ , ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందులు, ఎరువుల వ్యాపారులకు అవగాహన ....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...మండల కేంద్రంలో రైతు వేదిక నందు పురుగుమందుల ఎరువుల మరియు విత్తన వ్యాపారులకు ఏడిఏ విజయచంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి వాణి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగు మందుల చట్టం మరియు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ఈ చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. ప్రతి ఒక్క షాపులో తప్పనిసరిగా లైసెన్సులను డిస్ప్లే చేయాలని, స్టాప్ బోర్డు మరియు ధరల పట్టికను ప్రదర్శించాలని, స్టాక్ బుక్ లను విధిగా రోజువారీగా అప్డేట్ చేయాలని, లైసెన్స్ నందు పిసిలు ఓ ఫామ్ లు జతపరచుకోవాలని, పివో ఎస్ మెషిన్ లో ఉన్నటువంటి బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ సరితూగాలని సూచించారు. ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినట్లు సమాచారం వస్తే వారిపై సంబంధిత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలకు సంబంధించి జి ఓ టి రిపోర్ట్స్ మరియు విత్తన తయారీదారు యొక్క లైసెన్స్, సోర్స్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించరాదని ఎక్కడైనా అటువంటి ఫిర్యాదు వస్తే వారిపై చర్యలు తీసుకోబడతాయని సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వ్యవసాయ శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పురుగుమందుల ఎరువుల మరియు విత్తన డీలర్లు మరియు ఏఈవోలు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండండి :

**వ్యవసాయ శాఖ అధికారి వాణి....**

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...మండలంలోని కేశవాపురం గ్రామంలో రైతులకు వివిధ అంశాలపై గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఎవరైనా గుడ్డ సంచులలో కానీ, నకిలీ లేబుల్ తో ఉన్న ప్యాకెట్లలో కానీ విత్తనాలు అమ్మినట్లయితే ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు తీసుకోవద్దని, లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ నుండి మాత్రమే విత్తనాలను తీసుకోవాలని సూచించారు. పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లును జాగ్రత్తపరచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. అనంతరం వేసవిలో లోతు దుక్కులు చేయడం వలన భూమి లోపల పొరల్లో ఉన్న పురుగుల యొక్క గ్రుడ్లు లార్వాలను నశింప చేయొచ్చని తెలిపారు. అదే విధంగా జనుము ,జీలుగా, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్ల వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. మట్టి పరీక్ష నమూనాలను ఏ విధంగా సేకరించాలి మరియు మట్టి పరీక్ష ఫలితాల విశ్లేషణ గురించి తెలియజేశారు. అనంతరం వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా జరిగే అనర్థాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ మరియు రైతులు పాల్గొన్నారు.



# ప్రచార రథాలు ప్రారంభం



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్... రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి శాసనమండలి ఎన్నికలకు పార్టీ ప్రచార రథాలను జెండా ఊపి గురువారం ప్రారంభించారు. శాసనమండలికి నల్లగొండ -ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయనకు ఘన విజయం చేకూర్చేందుకు గాను బీఆర్ఎస్ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఖమ్మం తెలంగాణ భవన్ ప్రాంగణంలో పార్టీ ప్రచార రథాలను సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, శీలంశెట్టి వీరభద్రం, పగడాల నాగరాజు తదితరులు గులాబీ జెండాలు ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ"," వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"," జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"," రాకేష్ రెడ్డికే మన ఓటు గెలిపిద్దాం గెలిపిద్దాం"," బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిద్దాం అంటూ నినాదాలిచ్చారు

## కొలిపాక"దశదిన" కార్యక్రమానికి హాజరైననున్నా నాగేశ్వరరావు

వైరాసూర్యమేజర్ న్యూస్:- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు వీరస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుతాటిపూడి గ్రామానికి చెందిన కొలిపాక వీరస్వామి ఈనెల 13వ తేదీన గుండెపోటుతో హఠాత్ మరణానికి గురయ్యారు వీరస్వామికి ముగ్గురు కుమారులు చిన్న కుమారుడు కొలిపాక రంగారావు వైరా పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. ఈ దిశ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మెరుగు సత్యనారాయణ వైరా టౌన్,కొణిజర్ల మండల కార్యదర్శి లు సుంకర సుధాకర్ చెరుకుమల్లి కుటుంబరావు బోడెపుడి విజ్ఞాన కేంద్రం (ఖమ్మం) బాధ్యులు ఏడు నూతల శ్రీనివాసరావు కళ్యాణ నాగేశ్వరావు వీరితోపాటు కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# వైద్యశాలలో ప్రసవాల సంఖ్య పెంచాలి





**-ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలి..**
**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన..**
**-జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి..**
**- డాక్టర్ భాస్కర నాయక్..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-వైద్యశాలలో ప్రతినెల ప్రసవాల సంఖ్య పెంచే విధంగా వైద్య సిబ్బంది కార్యాచరణ ఉండాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సూచించారు. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్సిలో జరుగుతున్న అమ్మ కోసం, గర్భిణీ స్త్రీల క్లినిక్ ను పలు రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బంది కి సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ కోసం గర్భిణీ స్త్రీల క్లినిక్ గురించి గ్రామాల్లో ఉన్న గర్భిణీలకు అవగాహన కల్పించాలని వీలైనంత త్వరగా గర్భిణీ స్త్రీలు ఆన్లైన్ నమోదు చేయించుకోవాలన్నారు. చిన్నపిల్లలకు ప్రతినెలా ఇచ్చే టీకాల టార్గెట్ ను పూర్తిచేయాలని, అకాల వర్షాల వలన ఏజెన్సీ ప్రాంతాల్లో విష జ్వరాలు, చర్మవ్యాధులు, ప్రబలే ప్రమాదం ఉందని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ప్రధాన కేంద్రంలోనే ఉంటూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. అనంతరం ఆయన గర్భిణీ స్త్రీల క్లినిక్ విచ్చేసిన మహిళలతో కాసేపు ముచ్చటంచి వైద్యశాలల్లో అందుతున్న సేవల గురించి ఆరాధిశారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి ప్రియాంక, సిబ్బంది పూలమ్మ, ఎస్తర్ రాణి, కృష్ణయ్య, శారారాణి, సుశీల, పుష్ప, జయలక్ష్మి, ప్రసాద్, కళ్యాణ్, తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలి**

**- అడిషనల్ డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్ సూచించారు. గురువారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపి రిజిస్ట్, సిబ్బంది హాజర్ రిజిస్టర్, ఫార్మా స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సదుపాయం గురించి రోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రజలు కాచి వడబోసిన నీటిని తాగాలన్నారు. ప్రతి శు క్రవారం ఫ్రైడే నీ డ్రైడే గా నిర్వహించి. పాత నీటిని తొలగించి కొత్త నీటిని నింపుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో దోమల సంచరించకుండా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఖాళీ కొబ్బరి బోండాలు, వాడి పడేసిన టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, ఇంటి పరిసరాల్లో లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న గిరిజనులు గిరిజన ఇతరు లు ఆర్ఎంపి వైద్యులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. ప్రతి గ్రామంలో ఏఎన్ఎం హెల్త్ సబ్ సెంటర్లు ఉన్నాయని జ్వరం వస్తే వెంటనే అక్కడికి వెళ్లాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు మందులు ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు కూడా క్రమం తప్పకుండా ప్రభుత్వ వైద్యులు సూచించిన మందులను వాడుతూ ప్రభుత్వ ఆత్పత్రిలోనే కాన్పులు చేయించుకోవాలన్నారు. ఇలా పరిశుభ్రత పాటించడం వల్ల సీజనల్ వ్యాధులు మన దరికి చేరవన్నారు. వైద్య సిబ్బంది కూడా సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజా, స్టాఫ్ నర్స్ శోభారాణి, ఫార్మసిస్ట్ లక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్ ఇమామ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రికార్డ్ ఆపరేటర్ ప్రశాంత్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయంలో వైభవంగా చండీ హెూమం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి పురస్కరించుకొని చండీ హెూమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ గణపతి పూజ నిర్వహించి స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి, శ్రీ దుర్గా, మహా సరస్వతి మూల మంత్రాలు పారాయణం చేస్తూ వివిధ రకాల హెూమ ద్రవ్యాలు ఆవు నెయ్యి సమిధలు హెూమగుండంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, సీతాయిగూడెం, యాతాలగుంట గ్రామాల భక్తులు పాల్గొని హెూమగుండంలో నెయ్యి సమిధలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ప్రతినెల పౌర్ణమి రోజు చండీ హెూమం, మాసశివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం, ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఈ కార్యక్రమములో పాల్గొనే భక్తులు ముందుగా ఆలయ సిబ్బంది 9959108107 ని సంప్రదించాలని కోరారు.

# కల్టివేటర్ అపరహణ

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస)్-. మల్లెల మడుగు గ్రామానికి చెందిన రాగం మల్లయ్య అనే రైతు మొండికుంట నుండి సారపాక వెళ్లి మల్లెల మడుగు ప్రధాన రహదారి పక్కన తన పంట చేలో కల్టివేటర్ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఆయన తెలియజేశాడు. ఈ విషయంపై అశ్వాపురం పోలీస్ స్టేషన్లో రైతు ఫిర్యాదు చేశాడు.

# నిరుద్యోగ యువత కోసం సింగరేణి వాహన టెండర్లు

**- ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నందు అద్దె వాహన నిర్వహణకు ఏరియా పరిధిలోని నిరుద్యోగ యువత నుండి వాహన టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్ తెలిపారు. అయితే మొదటి ప్రాధాన్యతగా ఓసి ప్రభావిత వాసులకు భూ నిర్వాసితులకు, అదేవిధంగా రెండవ ప్రాధాన్యతగా మాజీ కార్మికుల నిరుద్యోగ పిల్లలకు, మూడవ ప్రాధాన్యతగా ఓసి ప్రభావిత ప్రాంత నిరుద్యోగులు మాత్రమే అర్హులని జీఎం తెలిపారు. టెండర్ వివరాల్లోకి వెళితే ఒక టూ వీల్ డ్రైవ్ క్యాంపర్ జీప్ వాహనం కోరకు టెండర్ లు ఆహ్వానించడమైనదని జిఎం తెలిపారు. ఈ ఏడాది జూన్ నెల 15వ తేదీ సా.4.30 వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. అదేవిధంగా టెండర్ దరఖాస్తు ఫీజు రూ. 590 లను జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగం నందు చెల్లించి దరఖాస్తు ఫారం పొందాలని అన్నారు. అర్హత గల టెండర్ దరఖాస్తు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు . వాహనానికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.నాన్ ఎసి టు వీల్ డ్రైవ్ క్యాంపర్ జీప్ వాహనం( ఒకటి మాత్రమే) నెలకు 1000 కిలోమీటర్లు చొప్పున ఐదు సంవత్సరాల కాల పరిమితితో, రోజుకు 12 గంటలు వాడుకోవడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు పర్చేజ్ విభాగం, జి.యం కార్యాలయం, ఇల్లందు ఏరియా వారిని సంప్రదించాలని తెలిపారు.

# ఎంపీ ఎలక్షన్లో పనిచేసిన సింగరేణి సిబ్బందినీ ఆన్ డ్యూటీ గా పరిగణించాలి

**- బి ఎం ఎస్ నేత యాదగిరి సత్తయ్య**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించిన క్లరికల్, ఎస్ పిసి సిబ్బంది ని ఆన్ డ్యూటీ గా పరిగణించి టి ఏ డి ఏ లు ఇవ్వాలని బి ఎం ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య గురువారం నాడు డైరెక్టర్ పా ఆపరేషన్ ఎన్ వి కే శ్రీనివాస్ ను కోరినట్లు ఏరియా ఉపాధ్యక్షులు నాయన సైదులు తెలిపారు. డైరెక్టర్ పా గోదావరిఖని పర్యటన సందర్భంగా యాదగిరి సత్తయ్య వారిని కలిసి ఈ విషయమై ఒక మెమోరాన్ని సమర్పించారనీ తెలిపారు. విధులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని టి.ఎ, డి.ఏ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసిశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉన్నప్పటికీ పారిశ్రామిక వివాదాల చట్టం అమలులో ఉండగా బొగ్గు పరిశ్రమలో చేస్తున్న కార్మికులకు కొన్ని రాష్ట్రాలలో పరిగణించిన తెలంగాణ రాష్ట్రం సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఆన్ డ్యూటీగా ప్రకటించకపోవడం మూలముగా సంవత్సర హాజరులలో నష్టం తోపాటు దీపావళి బోనస్ లాభాల వాటా అంశాలలో కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని తక్షణమే ఎన్నికలలో విధులు నిర్వహించిన కార్మికులకు ఆన్ డ్యూటీ గా ప్రకటించి టిఏడిఏ అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకొని సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేసిశారు. యాదగిరి సత్తయ్య తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ,మద్దతుగా ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు, ఏరియా కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



# పేరుకు చైతన్య వంతమైన జిల్లా

**-ఒక్క యూనివర్సిటీ రాక పాయే...**
**-ముగ్గురు మంత్రులున్నా జిల్లాకు ఒరిగింది శూన్యం**
**-జూన్ 10 తర్వాత బిఆర్ఎస్ ఖాళీ**
**-మార్పు కోరుకున్న ప్రజలకు ఫలాలు అందక పాయే**
**-కాంగ్రెస్, బిఆర్ఎస్ లు నాణానికి బొమ్మ, బొరుసు**
**-విద్యావంతుడైన ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి**
**-బిజెపి ముఖ్య నాయకులు రఘునందనారావు**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - భారతీయ జనతా పార్టీ, నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం గురువారం భద్రాద్రి కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్లో నిర్వహించారు. బిజెపి అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ సమ్మేళనంలో బిజెపి ముఖ్య నాయకులు రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యావంతుడు, నిస్వార్థపరుడు అయిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులు నమ్మకంతో గతంలో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే తన స్వలాభం కోసం రాజీనామా చేసి మధ్యంతర ఎన్నికలకు కారణమయ్యారని అన్నారు. తిరిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ప్రశ్నించే తత్వం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపిస్తే తన నోటికి తాళం వేసినట్టేనన్నారు. ప్రతినిత్యం అధికార పార్టీని ప్రశ్నించే మల్లన్న అదే అధికార పార్టీ అభ్యర్థిగా గెలుపొందితే ఇక ఎవరిని ప్రశ్నిస్తారని అన్నారు. ఏ మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నారో నేడు ఆ మార్పు జరిగిందా అని విజ్ఞులైన మేధావులు ఆలోచన చేయాలన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తడిసిన ప్రతి గింజా కొంటామని రైతాంగానికి చెబుతున్నారని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేది కేంద్ర ప్రభుత్వమని స్పష్టం చేశారు. అధికారం, జెండా మారింది కానీ పేద ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లు రెండు ఒకే నాణానికి ఉన్న బొమ్మ బొరుసు లాంటివని తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కాపాడితే నేడు కాంగ్రెస్ కాళేశ్వరం లో అక్రమాలను వెలికి తీయకుండా బిఆర్ఎస్ ను కాపాడుతుందని ఆరోపించారు. అధికార పార్టీకి చిత్త శుద్ధిలేదని అధికారంలోకి రాగానే మొదట కాళేశ్వరం పేరిట, తర్వాత ఫోన్ ట్యాపింగ్ పేరట హడావుడి చేసారని చర్యలు చేపట్టడంలో మాత్రం విఫలమయ్యారని అన్నారు. గతంలో కాళేశ్వరం విషయంలో సీబీఐ చేత విచారణ చేపట్టాలని, తనవద్ద అన్ని సాక్షాదారాలు ఉన్నాయంటూ కేంద్రప్రభుత్వనికి పీసీసీ హెూదాలో విజ్ఞప్తి చేసిన రేవంత్ రెడ్డి నేడు



చర్యలు తీసుకోవడంలో ఆలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడన్నది ఎంత సత్యమో 3వసారి కేంద్రంలో ఏర్పాటు చేయబోయేది నరేంద్రుడి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఏ దేశానికెళ్ళిన భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచి నేను భారతీయుడిని సగర్వంగా చొప్పుకునే లా భారత ఖ్యాతిని పెంచారని కొనియాడారు. జూన్ 10 అనంతరం బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని, కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలి ఉంటారని జ్యోస్యం పలికారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, పాలమూరు లాంటి మారుమూల ప్రాంతంలో యూనివర్సిటీ ఉందని, ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఒక యూనివర్సిటీ కూడా రాకపోవడం శోచనీయమన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ సమ్మేళనంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులకు గాయాలు..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లాకు చెందిన టీఎస్ 17 బి 2799 కారు వియ్యం బంజర నుండి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో మండల పరిధిలోని ఎర్రగుంట ప్రధాన సెంటర్లో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు వెనుక ఉన్న సతీష్ వెంకటకృష్ణకి నడుము, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా, గాయపడిన వ్యక్తులకు 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి అనంతరం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ప్రమాద గురి అయిన ఇద్దరు వ్యక్తులు ఎర్రగుంట గ్రామంలోని కే కాలనీకి చెందిన వ్యక్తులుగా గ్రామస్తులు గుర్తించారు. సంఘటన స్థలానికి అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# ఎసిబి వలలో చిక్కిన డిప్యూటీ తహసిల్దార్

**-లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి అధికారులు**
**-చర్ల మండలంలో మొదటిసారి ఎసిబి దాడులు**
**-ఒక్కొక్కరుగా బయటికి వస్తున్న బాధితులు**
**-లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలి**

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) - చర్ల మండల రెవెన్యూ శాఖలో అవినీతి బట్టబయలైంది.ఒక గిరిజన మహిళ కొనుగోలు చేసిన మూడు ఎకరాల భూమికి కె.పారం కింద పట్టాదారు పాసుపుస్తకాలు చేయడానికి రూ 20000 లు లంచం తీసుకుంటూ చర్ల డిప్యూటీ తహసిల్దార్ బీరవెల్లి.భరణిబాబు ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కారు.ఇదే విషయమై గతంలో భూమి కొనుగోలు చేసిన వ్యక్తుల వద్ద డిటి భరణిబాబు రూ2 లక్షలు తీసుకున్నారని మళ్ళీ అదనంగా యాభై వేల రూపాయలు డిమాండ్ చేయడంతో విసిగిపోయిన రైతు కర్ల.రాంబాబు ఎసిబి అధికారులను ఆశ్రయించడంతో గురువారం మధ్యాహ్నం చర్ల రెవెన్యూ కార్యాలయంపై దాడి చేయగా ఇరవై వేల రూపాయల లంచం తీసుకుంటుండగా డి.టి భరణి బాబు ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్పీ రమేష్ వెల్లడించిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దండుపేట జడ్ లో సుంకర.ఉదయ భాస్కర్,సుంకర.చంద్ర ప్రసాద్ లకు చెందిన 3/3,3/4 సర్వే నెంబర్లు గల భుమిని దండుపేట గ్రామానికి చెందిన పర్శిక.రాజేశ్వరి అనే గిరిజన మహిళ గత రెండు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి ఆ భూమిని తన పేరిట పట్టా చేయించుకునేందుకు కె.పారం కింద దరఖాస్తు చేసుకోగా పట్టా మార్చాలంటే రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిప్యూటీ తహసిల్దార్ (అప్పటి ఇన్చార్జి తహసిల్దార్) అడగగా ఒక్కసారి లక్ష రూపాయల చొప్పున రెండు దఫాలుగా మొత్తం రెండు లక్షలు ఇచ్చారని అయినా పట్టాదారు పాసుపుస్తకాలు చేయడంలో తాత్సర్యం చేస్తూ గత వారం రోజుల క్రితం మళ్ళీ మరొక యాభైవేల రూపాయలు కావాలని అడగడంతో విసిగిపోయిన రాజేశ్వరి భర్త రాంబాబు ఎసిబి అధికారులను ఆశ్రయించాడని తెలిపారు.గురువారం రూ 20 వేలు రాంబాబు వద్ద లంచంగా తీసుకుంటుండగా తాము రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఆయన తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు ఎసిబి అధికారులకు చిక్కటం ఇది రెండవసారి అని, గతంలో కూడా బూర్గంపాడు మండలంలో ఇసుక ట్రాక్టర్ల వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారని ఎసిబి డిఎస్పి తెలిపారు.



భరణి బాబును విచారణ చేసిన అనంతరం రిమాండ్ కు తరలిస్తామని, శాఖా పరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే 1406 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు.

**-అక్రమాలకు అడ్డుకట్ట పడేనా?**

చర్ల మండలంలో రెవెన్యూ అధికారుల అవినీతికి బలైన బాధితులు కోకొల్లలుగా ఉన్నారని సమాచారం. గిరిజనేతరుల అనుభవంలో ఉన్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు చేయించడానికి కొందరు మధ్యవర్తుల ప్రమేయంతో భారీ మొత్తంలో నగదు చేతులు మారిందని సమాచారం. ఎసిబి అధికారులు విచారణ జరుగుతుండగానే గొమ్ముగూడెం గ్రామానికి చెందిన గిరిజనేతర రైతు ఒకరు తాను కూడా రూ 2 లక్షల 70 వేల వరకు నగదు ఇచ్చానని తన పరిస్థితి ఏమిటని వాపోతూ అక్కడకు వచ్చాడని సమాచారం. రానున్న వారం రోజుల్లో పూర్తిస్థాయిలో బాధితులు లెక్కతేలనున్నట్లుగా స్థానికులు చర్చించుకుంటున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలే కాదు మండల పరిధిలో ఇసుక, మట్టి అక్రమ రవాణాకు పాల్పడే అక్రమార్కులకు కూడా ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ డిప్యూటీ తహసిల్దార్ అండదండలు అందిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏకలవ్య పాఠశాలకు అక్రమ మార్గంలో వేల క్యూబిక్ మీటర్ల ఇసుక రవాణా చేసిన విషయంలో కూడా ఆయన హస్తం ఉందని స్థానికులు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చినా రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం స్థానికుల చర్చకు బలం చేకూరినట్లు అవుతుంది. ఇప్పటికైనా ఈ అక్రమ ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తారో లేదో వేచి చూడాలి. రెవెన్యూ శాఖ అధికారులు ఇప్పటికైనా తమ తీరు మార్చుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తే చాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నకు చట్టసభకు పంపుదాం

-ఓటు అడిగే హక్కును కోల్పోయిన బీజేపీ, బీఆర్ఎస్
-ఎస్ కే సాబీర్ పాషా.
-మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి
-నూకల రంగారావు.
-ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు.



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ప్రజావ్యతిరేక పాలకులను నిలదిస్తున్న తీన్మార్ మల్లన్న ప్రజాగొంతుక అని, ఈ గొంతుకను చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్థితిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెండుకోట్ల ఉద్యోగాల హామీతో బిజెపి, రెండు లక్షల ఉద్యోగాల హామీతో బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. మధ్యలో కాడి వదిలేసిన బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థికి ఓటుఆడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా కోటి మందిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపాలు చేసిన బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న ఎన్నికలో తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కే లాల్ పాషా, జకరయ్య, కాంగ్రెస్ నాయకులు కొమ్మరిరాజు విజయ, రాంబాబు, భార్గవి, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవతలకు బోనాల సమర్పణ



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –మండల పరిధిలోని రావికంపాడు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి, ఐదో వార్షికోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలోని మహిళలందరూ పరమాన్నం బోనాలు తయారు చేసి ముత్యాలమ్మ కు, బొడ్రాయి, నైవేద్యం సమర్పించారు. ముందుగా గ్రామంలోని మహిళలందరూ బొడ్రాయికి, ముత్యాలమ్మ కు, నీటితో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ ఈ కృష్ణయ్య, కార్యదర్శి మద్దిరాల చిన్న పిచ్చయ్య, రాజు, జనార్ధన్, బి కోటేశ్వరరావు, రాచకొండ నాగేశ్వరరావు, చిమటా పుల్లయ్య, తిరుపతయ్య, భాస్కర్, గాలం రవి మద్దిరాల పెద్ద పిచ్చయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# రమణయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )– మండలం పరిధిలోని దంతెలబోర గ్రామ రైతు ఎల్లంకి రమణయ్య అనారోగ్యంతో మరణించారు. గురువారం దంతెలబోరలోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కిసాన్ సెల్ కన్వీనర్ మెంటం రాము, పోలెబోయిన కన్నయ్య, బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డి గెలుపుకై బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల ప్రచారం

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)– బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్నటువంటి ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కెసిఆర్ ఆదేశానుసారం వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో పాల్వంచలో పట్టభద్రులను కలిసి రాకేష్ రెడ్డి బ్యాలెట్ పత్రంలో మూడో నెంబర్ పై ఒకటి వేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పట్టభద్రులను కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగానే పాల్వంచలోని డాక్టర్లు కలవడం వారిని ఓటు అడగటం వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, కాలువ ప్రకాష్, సమ్మయ్య గౌడు, బేతంశెట్టి విజయ్, రాజశేఖర్, మహేశ్వరం, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.
–గిరిజన రైతులను పరామర్శించిన సిపిఐ నాయకులు.



పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని రేగుల గూడెం పంచాయతీ రాళ్ల చిలకలో సోమవారం కురిసిన వర్షానికి పిడుగుపాటుగురై 13 పశువులు మృతి చెందినవి. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు గురువారం రాళ్ల చిలక చేరుకొని రైతుల మడకం జోగయ్య లక్కు నరేష్ లను పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సాబీర్ పాషా మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజన రైతులను ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి నష్టపరిహారం ఇచ్చి గిరిజన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. వారితో పాటు సిపిఐ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే లాల్ పాషా, జకరయ్య, దారా శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, ఆలెం సమ్మయ్య, వజ్జ నారాయణ, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాల పై దాడులు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని దోమల వాగు, గోదావరి పరిసర ప్రాంతాల్లో నిషేధిత గుడుంబా తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన గుడుంబా స్థావరాలపై భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నిసా బేగం ఆదేశాల మేరకు ప్రత్యేక ఎక్సైజ్ డిటిఎఫ్ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. భద్రాచలం ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడులలో సుమారు 400 లీటర్ల బెల్లం పానకం లభ్యం కాగా, గుడుంబా తయారీకి ఉపయోగించే సామాగ్రి దొరికినట్లు అధికారులు వెల్లడించారు. గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని, డ్రమ్ములను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. ఎవరైనా నిషేధిత గుడుంబా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, గుడుంబా తయారీ అమ్మకాలు జరిగితే సమాచారం అధికారులకు ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. ఈ దాడులలో భద్రాచలం ఎక్సైజ్ కానిస్టేబుల్ లు వీరబాబు, బాబు డ్రైవర్ వెంకట్ కొత్తగూడెం డిటిఎఫ్ ప్రత్యేక అధికారి గౌతమ్ వారి సిబ్బంది, పాల్వంచ ఎక్సైజ్ ఎస్ఐ వారి సిబ్బంది వారితో పాటు నూతన ట్రైనింగ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– అక్రమంగా ఐచర్ వ్యాన్లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కట్టుగూడెం గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గుంపెన నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడియం వెళుతున్న ఏపీ07 టిఎఫ్9068 ఐచర్ వ్యాన్లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా సుమారు 90 క్వింటాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆ వ్యాన్ ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి ఐదుగురుపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో పేకాట, కోడిపందాలు, జూదం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. పెట్రోలింగ్ లో ఏఎస్ఐ సర్దార్, కానిస్టేబుల్ రాంబాబు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రియాంక అల







సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్) –సుజాతనగర్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించి, తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినటువంటి ధాన్యం యొక్క నిర్ణీత తేమశాతం (17%) వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని అకాల వర్షాలకి తడవకుండా టార్పానులతో కప్పి ఉంచాలని మరియు కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబందిత మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం అధికంగా ఉన్నందువలన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ త్రినాథ్ బాబు , జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి,జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మరియు జిల్లా సహకార అధికారి ఖుర్షీద్ అధికారులు పాల్గొన్నారు.

# కంపెనీ విత్తనాలు కాకుండా నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



- రైతులు విత్తన బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి
- అశ్వారావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం
- రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్ నమోదు
- సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ ఆమోదం కంపెనీ విత్తనాలు కాకుండా నాసరికం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వరావుపేట అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం విత్తన డీలర్లను హెచ్చరించారు. గురువారం చంద్రుగొండ రైతు వేదికలో అగ్రికల్చర్, పోలీస్ డిపార్ట్మెంట్, ఆధ్వర్యంలో ఐదు మండలాల స్థాయి విత్తన, పురుగు మందుల, డీలర్లు, షాపుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అశ్వరావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాలకు చెందిన విత్తన డీలర్లు, పురుగుమందు షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏడిఏ అఫ్జల్ బేగం మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తన డీలర్లు రైతులకు ప్రభుత్వం ఆమోదం పొందిన కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు అమ్మిన ప్రతి రసీదు పై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే రైతులకు అందించే విత్తనాల వివరాలు బిల్ వెనుక ఉండాలన్నారు. రైతులకు విత్తనాలు ఇచ్చేముందు వారి భూములను పరిశీలించి విత్తనం నాటాల వద్దా అనే విషయాన్ని రైతులకు క్లుప్తంగా వివరించాలన్నారు. ముఖ్యంగా భూమిలో తేమశాతాన్ని గుర్తించాలన్నారు. రైతులు వారి ఇష్టమైన విత్తనాలను అడిగినప్పుడు వాటిని మాత్రమే విక్రయించాలన్నారు. అలా కాదని ఇవి మంచివి అవి మంచివి అని రైతులకు బలవంతంగా మీరు విత్తనాలు అంట కడితే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఈ ప్రాంతం మొత్తం గిరిజన ప్రాంతం కాబట్టి గిరిజనులకు ఎలా పంటలు వేయాలో ఇప్పటివరకు తెలియదని. వాటికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఏఈవోలు, విత్తన డీలర్లు, గ్రామాల్లో పర్యటించి రైతులు అవగాహన పెంపొందించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం యాజమాన్యం పద్ధతిలో జరిగే విధంగా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులపై ప్రత్యేక దృష్టి సారించిందని. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు స్క్వాడ్లను నియమించడం జరిగిందన్నారు. ఏ క్షణంలోనైనా వారు షాపులపై రైట్ చేసే అధికారం ఉందన్నారు. అలాగే రైట్స్ చేసే సమయంలో ఎవరైనా కావాలని చెప్పి షాపులను మూసివేస్తే. అట్టి షాపుల లైసెన్సులను సైతం రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు కూడా ప్రభుత్వం ఆమోదం పొందిన విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా తిరిగి అమ్మేవారి వద్ద ఎట్టి పరిస్థితుల్లో కూడా కొనుగోలు చేయవద్దన్నారు. అలా ఎవరైనా విత్తనాల అమ్మినట్లు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి మాట్లాడుతూ... రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే ఆ షాపు యజమానిపై పీడి యాక్ట్ కింద నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు కంపెనీ వివరాలు తెలియవు కాబట్టి. ఆ విత్తనాలు మీరే తెచ్చి అమ్ముతున్నారు కనుక ఆ బాధ్యత కూడా మీపైనే ఉంటుందన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వ ఆమోదించినా విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. అలాగే రైతులు కూడా తాము కొనుగోలు చేసిన బిల్లులను తమ పంటలు అమ్ముకునేంతవరకు తమ వద్ద భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఏవోలు వినయ్, కరుణామయి, నవీన్, అనూష, ఏఈఓ లు విత్తన, పురుగుమందుల, షాపుల డీలర్లు, పాల్గొన్నారు.

# డిఎంఎఫ్ టి పనుల పై సమీక్ష సమావేశం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో డిఎంఎఫ్టి (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ట్రస్ట్) ) ద్వారా చేపడుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో డి ఎం ఎఫ్ టి ద్వారా పనులు చేపడుతున్న ఏజెన్సీలన్నీ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం లోగా జిల్లాలో డి ఎం ఎఫ్ టీ ద్వారా చేపడుతున్న పనుల పురోగతి మొదలు పెట్టని పనులు, పురోగతిలో ఉన్న పనులు, పూర్తి అయిన పనులకు సంబంధించి పూర్తి వివరాలు నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే పూర్తి అయిన పనులు అన్నిటికీ క్వాలిటీ కంట్రోల్ నివేదికలు అందజేయాలనిఅధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, పంచాయతీ రాజ్ ఈ ఈ, ఆర్ అండ్ బి ఈ ఈ, మిషన్ భగీరథ ఈ ఈ, మున్సిపల్ కమిషనర్లు, డి ఈ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–మండలపరిధిలోని వేపలగడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాలలో జరుగుతున్నటువంటి అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో చేసిన పనులను పరిశీలించారు. ఎలక్ట్రికల్ పనులు, విద్యుత్ తీగలు బయటకు వేలాడటం గమనించి, పనులు తాత్కాలికంగా చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి మళ్లీ పాఠశాల తనిఖీకి వస్తానని, పనులు అన్ని నాణ్యత పాటిస్తూ శాశ్వత ప్రతిపదికపైన పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు అన్ని సౌకర్యాలు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విద్యార్థులు తిరిగి పాఠశాలల ప్రారంభం నాటికి అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని హంగులతో నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ఏర్పాట్లు చేయాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యా చందన, తాసిల్దార్ శిరీష, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించండి- మిర్యాల రంగయ్య.




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఐ ,ఎఐటియుసి సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్యఅన్నారు. సీపీఐ, సిపిఎం, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఆయన సిపిఐ ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులను నిలువునా ముంచిన బిజెపి బిఆర్ఎస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. జర్నలిస్టు వృత్తిని ఆయుధంగా మలుచుకొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కడుతున్న మల్లన్న లాంటి ప్రశ్నించే గొంతుకలు చట్టసభల్లో ఉంటేనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని, తీన్మార్ మల్లన్న చట్టసభకు పంపించాల్సిన బాధ్యత పట్టబద్రులదేనని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ దొందు దొందేనని రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం కోటి ఉద్యోగాలను తొలగించి ఉద్యోగస్తులను రోడ్డు పాలు చేసిందని రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లలో లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటలాడేరని విమర్శించారు. ఈనెల 27న జరిగే ఉప ఎన్నికల్లో పట్టపద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీన్మార్ మల్లన్నను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు,ప్రశ్నించే గొంతుక తీర్మాన్ మల్లన్న,ప్రజలను చైతన్య పరుస్తు అవినీతి తిమంగలాలను తన మీడియా ద్వారా ఎండగట్టే మల్లన్నకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న యువకార్మికులు గ్రాడ్యుయేట్లు తమ ఓటు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గేలిపించాలని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య అన్నారు.తమ ఓటు ద్వారా మతోన్మాద ఫాసీస్టు విధానాలు అవలబింస్తంన్న బిజెపి కి చెంపపేట్టు కావాలని పది సంవత్సరాలు నిరుద్యోగ సమస్యను పెంచి పోషించిన బిఆర్ఎస్ కు చరమగీతం పాడాలని వారు గ్రాడ్యుయేట్ లకు పిలుపు ఇచ్చారు.ఈ సమావేశంలొ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,ఉపాద్యక్షులు దాసరి రాజారామ్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్,వల్లాల రాజమోగిలి, షేక్ వలి, ఈర్ల రవి, జంగంపల్లి మోజెస్,కనకతార, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపుకోసం సిపిఐ విస్తృత ప్రచారం

**– ప్రశ్నించే గొంతుకతోనే ప్రజలకు, పట్టభద్రులకు న్యాయం**

**–సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపుకోసం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఎల్ఐసి, బ్యాంకులు, విద్యాసంస్థల్లోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ప్రచార కరపత్రాలు అందించి మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచినా పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి కేసీఆరుకు ఊడిగం చేయాంతోనే కాలంవెళ్లదీశాడని, ఆరేళ్ళ పదవిని కట్టబెడితే పదవినుంచి తప్పుకొని ఉప ఎన్నికకు కారణమయ్యాడని విమర్చించారు. రాజధానికే పరిమితమయ్యే బిజెపి అభ్యర్థికి ఓట్లడిగె అర్హత, హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితిలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ కలయికనే ప్రజలు కోరుకుంటున్నారని, వారితోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. బాధ్యతగల పౌరుడిగా అనాదిగా ప్రజలపక్షం వహిస్తూ పాలకులను నిలదీసే సత్తావున్న మల్లన్నను పట్టభద్రులు శాసనమండలికి పంపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఫహీమ్, జర్పుల ఉపేందర్, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ చారి, యూసుఫ్, ధర్మరాజు, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, ఖయూమ్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**–ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న శాసనమండలిలో ఉండాలి..**

**– మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకటస్వామి..**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ముఖ్య అతిథిలుగా టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకట స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలలో సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అలియాస్ (చింతపండు నవీన్) పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 హామీలలో 5 హామీలను ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్నామని, మిగిలిన రైతులకు రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు చెల్లిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, రానున్న రోజుల్లో మరిన్ని నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగులకు, ఉద్యోగులకు చేసింది ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాల నుండి తీన్మార్ మల్లన్న కేసీఆర్ ప్రభుత్వంచేసిన తప్పుడు నిర్ణయాలను ప్రశ్నిస్తూ ఉంటే తనపై 56 కేసులు పెట్టి జైలలో నిర్బంధించిన నిరంకుశ ప్రభుత్వమన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ వైఖరి కూడా నిరుద్యోగుల, ఉద్యోగుల కష్టాలను పట్టించుకోలేదని ఇప్పుడు ఓట్లు అడగడానికి రెండు పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓట్ల అడగడానికి సిద్ధమయ్యారని, మూడు జిల్లాల పట్టభద్రులు ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరమైన ప్రజా పాలన కొనసాగిస్తుందని , ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించాలని పట్టభద్రులను అభ్యర్థించారు.ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న, ఐఎన్టీయూసీ నాయకుడు డాక్టర్ శంకర్ నాయక్, టీజేఎస్ శివప్రసాద్, కోనేరు సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మసూద్, భూక్య రమేష్, సలిగంటి శ్రీనివాస్,సుందర్లాల్ కోరి,పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, తదితరులు

## సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులుఅందించాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఖరీఫ్ సీజన్ కు రైతాంగానికి విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని, బ్యాంకు రుణాలు మాఫీ చేసి నూతన రుణాలు ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి డి.వీర బ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి వ్యవసాయ అధికారికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. దేశానికి వెన్నెముకైనా రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, రైతులకు ఎరువులు, విత్తనాలు కూడా సకాలంలో అందించకపోవడం ,నకిలీ విత్తనాలు పంపిణీ చేయడం లాంటి చర్యలతో రైతన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ తో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల పరికరాలు ట్రాక్టర్లు సబ్సిడీపై రైతులకు అందించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు జరుపుల సుందర్ , కుక్క ముడి ప్రసాద్,టి.బాలు,గల్క భద్రం,రాజు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ దూసుకుపోతున్న కాంగ్రెస్ పట్టణ నాయకులు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్లగొండ ఉమ్మడి ఖమ్మం జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూర్య, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పట్టభద్రుల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షణలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ , కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్ల శ్రీనివాసరావు , బొల్లసూర్యం , గందె సదానందం, గ్రాడ్యుయేట్స్ పట్టణ కమిటీ అధ్యక్షులు గుమ్మడి విద్యాసాగర్, గ్రాడ్యుయేట్ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి ములుగునూరి రమేష్ గౌడ్, ప్రవేట్ అధ్యాపకుల సంఘం నేత దండ రామచంద్ర యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు ఎల్ కృష్ణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ముద్రగడ వంశీ , టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు చందావత్ రమేష్ , కమల్ కోరి, రేఖ రవిశంకర్, పింగళి నరేష్, శంకర్, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం రజాక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– ఈనెల 27న జరగనున్న నల్గొండ, వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్, ఎం.వి.టి.సి, సివిల్ డిపార్ట్మెంట్ లలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మంత్రులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అందరి సహకారంతో మిత్రపక్షాలు సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తెలంగాణ మట్టి వాసన తెలిసిన మాస్ లీడర్ లక్ష గొంతుల దిక్కర స్వరమై ఒక్క గొంతు గా మారిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులను పేరు పేరునా కలిసి ఓటు అభ్యర్థించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు ఆంతోటి నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ ఫిట్ కార్యదర్శులు,ఎండి సత్తార్ పాష, శనిగరపు కుమార్ బ్రాంచ్ కార్యదర్శి జల్లి కిరణ్, భీముడు, ఆర్గనైజింగ్ కమిటీ వెంకటస్వామి, ఐఎన్టియుసి నాయకులు రవీందర్(విటిసి) మంగ రమేష్, లెనిన్ బాబు, గోపాల్, శ్రీమన్నారాయణ, బాబుదిన్, టిఆర్ఎస్



రాజు, కొప్పుల కుమార్, ఎండి గౌస్ సిహెచ్ దేవేందర్, రామాచారి,గ్గోల శ్రీనివాస్, టి రమేష్, పరశురాం, నరసింహారావు, ఎల్లయ్య, జాన్సన్, సమ్మయ్య, రాజయ్య, శ్రీనివాస్, నాగ మోహన్, దుర్గ ప్రసాద్, హరీష్ ఎస్ కె రియాజ్, డి ఎల్ ఆర్ మిత్రులు రాజ్ కుమార్ యాదగిరి, రవి ,వెంకటేశ్వర్లు సుబ్బారావు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు , శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ భేటీ



సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో నిర్దేశించుకున్న 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ సంస్థ సీఎండీ ఎన్.బలరామ్‌తో గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన సింటార్స్ తదితర సంస్థలతో మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో సేవలు స్వీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. సింగరేణిలో అమలవుతున్న సాంకేతికతను, సంస్థ చేపడుతున్న నూతన వ్యాపార విస్తరణ చర్యలను స్వయంగా చూసేందుకు నవంబరులో ఆస్ట్రేలియా బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ వివరించారు. అలాగే మైనింగ్ రంగంలో నూతన సాంకేతికతలపై తమ దేశంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ప్రగతికి దోహదపడే అంశాలపై తగిన సహకారాన్ని అవసరమైనప్పుడు స్వీకరిస్తామని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ భేటీలో ఆస్ట్రేలియా కమిషనర్‌తో పాటు బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ రామకృష్ణ దస్త్రాల ఉన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**– పౌర్ణమి సందర్భంగా ఘనంగా చండీ హెూమం**

పాల్వంచ రూరల్, సూర్య ( మేజర్ న్యూస్) – మండల పరిధిలోని కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది.

**– పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహెూమం"**

పౌర్ణమి పౌర్ణమి సందర్భంగా దేవాలయ ఆవరణలో గల యాగశాలలో "చండీహెూమం" అర్చకులచే నిర్వహించబడినది. యాగశాలకు తీసుకువచ్చి మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహెూమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ హెూమంలో 30 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/– రుసుము చెల్లించి చండీహెూమంలో పాల్గొన్నారు. చండీహెూమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహెూమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది. ఈ కార్యక్రమములను కార్యనిర్వహాగాధికారి జి.సుదర్శన్ ఆదేశముల ప్రకారం ఆలయ అర్చకులు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.



# కాంగ్రెస్ ఎమ్మెల్సీ గెలుపు కోసం ప్రచారం.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని బేతంపూడి ,నర్సాయిగూడెం తదితర గ్రామాలలో గ్రాడ్యుయేషన్ ఓటర్లు ఇండ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, మధు రెడ్డి, బొడ్డు అశోక్, తేజావత్ మన్సింగ్ , రమేష్, బానోత్ బానిషి లాల్, తదితరులు పాలొగొన్నారు.

కార్మిక పక్షపాతి పర్సా సత్యనారాయణ –సీఐటీయు.

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–సీఐటీయు ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో పర్స సత్యనారాయణ 9వ వర్ధంతి, శత జయంతి సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ అడ్డా వద్ద గురువారం సభ నిర్వహించారు. ఈసభలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జే రమేష్ పాల్గొని మాట్లాడుతూ పర్సా సత్యనారాయణ సింగరేణి సంస్థ లో గుమాస్తా గా చేరి కార్మిక సమస్యలపై పోరాటాలు చేసే వారని,స్వాతంత్ర సంగ్రామం,తెలంగాణ రైతాంగ పోరాటం చేసిన యోధులు, మాజి శాసన సభ్యులు గా ప్రజా సమస్యలపై అవగాహన తో అసెంబ్లీ లో గళమెత్తే వారని అన్నారు.సీఐటీయూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు గా సుదీర్ఘ కాలం పనిచేశారని అన్నారు. కార్మికుల కోసం పోరాటాలు ఉధృతం చెయ్యటమే పర్సా కు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో కామ నాగరాజు మహమూద్, లక్ష్మణ్ రాము పాసి, ఎల్కపల్లి శ్రీనివాస్, పవన్ ,వెంకన్న, సత్యనారాయణ కోరి ,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ ఈజ్ బుల్లెట్ - కౌన్సిలర్ బండారి



కొత్తగూడెం అర్బన్ సూర్య మేజర్ న్యూస్)– మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు 35 వార్డులో నల్గొండ, ఖమ్మం, వరంగల్, జిల్లాల గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికల బీ ఆర్,ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 35 వార్డులో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారిపట్టబద్రులు ఓటర్ల ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టబద్రుల ఓటర్లను కలుస్తూ బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి రికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతోగెలిపించాలని బండారి కోరారు. ఈ కార్యక్రమంలో ఖాళీ తిరుపతి ,రాజు, సుబ్రహ్మణ్యం శర్మ , మణికంఠ,సృజన ,సౌజన్య, రూప బండారి, తదితరులు పాల్గొన్నారు.



# వివిధ గ్రామాల్లో బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం

## -బిజెపీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారంలో

## -బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచార కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం మండలం లోని జరిగిన వివిధ గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ మాట్లాడారు... కాంగ్రెస్,బీఆర్ఎస్ లపై నిరుద్యోగులు,పట్టభద్రులు, ఉద్యోగులకు నమ్మకం లేదన్నారు.అన్ని వర్గాల పట్టభద్రులు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రేమేందర్రెడ్డి విజయం నల్లేరు మీద నడకే అన్నారు.ఇప్పటికే రెండు విడతలుగా ప్రచారం పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27 న జరిగే ఎన్నికలలో మేధావులు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు.బీజేపీ కార్యకర్తలు పోలింగ్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.బీజేపీ గెలుపే



లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో పదేళ్ల పాటు చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికివి వరించాలని సూచిం చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఇస్లావతి నాగేశ్వరరావు, వీరు నాయక్ ఉదయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు యేసు నందు భక్తి పరులకు దగ్గరగా ఉండాలి

## -దేవునిలో తగ్గించుకొని జీవించడం నేర్చుకోవాలి

## -దైవ జనుడు పాస్టర్ చిలక ప్రభాకర్ .ఖమ్మం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో పరలోకపు గవిని ప్రార్థన మందిరంలో స్థానిక సంఘ కాపరి దేవిడ్ రాజు - సంధ్య రాణి వివాహ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ చిలక ప్రభాకర్ అనేక ప్రాంతాల్లో దేవుని సువార్త సునాదాన్ని విస్తారంగా ప్రకటిస్తున్న దైవ సేవకులు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని యందు భయము భక్తి కలిగిన భక్తిపరులకు సమస్త విషయాల్లో సహాయం చేస్తాడని చెప్పారు. భక్తిహీనులకు దూరంగా ఉండాలని తెలిపారు. దేవునిలో ప్రతి ఒక్కరూ తగ్గింపు జీవితం కలిగి బ్రతకాలని, బ్రతకటం నేర్చుకోవాలని తెలిపారు. ప్రభువైన ఏసుక్రీస్తు ఎరిగిన ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా జీవించడం నేర్చుకోవాలని తెలిపారు.యెహోవా నా కాపరి నాకు లేమి కలుగుదని దావీదు వలె జీవించడం నేర్చుకోవాలని సూచించారు.దేవుని యందు భయభక్తులు కలిగి యుండుట జ్ఞానానికి మూలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్.కె.వీరబాబు,గాలి శ్రీనివాస్,సంఘం కార్యదర్శి కాలపొంగు బాబురావు,ఉపాధ్యక్షుడు గట్టిగుండ్ల వెంకన్న,ట్రెజరర్ గడ్డిగుండ్ల





ధనలక్ష్మి,సంఘ సభ్యులు కాలెపొంగు బాబు,కర్రీ కృష్ణ,సంపంగి వీరబాబు,రాయబారపు సంజీవరావు,యాతాకుల సువార్త,కలకొండ నాగరత్నం, దేవాపొంగు భూలక్ష్మి,సునీత గట్టిగుండ్ల, విజయ్, తిరుపతిరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా యూనిటీ ఆఫ్ మాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవార్డు

## -గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాస్‌కు, ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత మోటపోతుల బాబురావుకు ఘనంగా సన్మానం




సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం జిల్లా యూనిటీ ఆఫ్ మాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాస్ ను , ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత మోటపోతుల బాబురావు ను ఘనంగా సన్మానించడం జరిగింది . యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ అధ్యక్షతన , జిల్లా కార్యదర్శి అవుట మధు , వర్కింగ్ ప్రెసిడెంట్ జాగటి మధు పర్యవేక్షణలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం లో కార్పొరేటర్ బిజి క్లైమేట్ మాట్లాడుతూ జూగుంట్ల శ్రీనివాస్ పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగం చేస్తూ నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ... విద్యా , వైద్యం పొందలేని నిరుపేదలకు ఆపన్న హస్తము అందిస్తూ.. వివిధ సామాజిక రంగాల్లో పనిచేస్తున్న సంఘాలతో కలిసి పని చేస్తూ సామాజిక స్పృహ కలిగిన గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు . వారికి అంతర్జాతీయ సేవారత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు . అలాగే సీనియర్ జర్నలిస్టు , ప్రజా సేవకులు ఆంధ్రప్రభ పత్రిక సీనియర్ పాత్రికేయులు మోటపోతుల బాబురావు కూడా జాతీయస్థాయిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. వారు ఇరువురు యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీకి రెండు కళ్ళ వంటి వారు అని, వీరి సహాయ సహకారాలు దళిత జాతి అభివృద్ధికి ఎంతో అవసరమని యూనిటీ ఆఫ్ మాల స్టీరింగ్ కమిటీ సభ్యులు గులగట్టు ఎల్లయ్య తెలిపారు. వీరు ఇరువురి ప్రజాసేవ జిల్లావ్యాప్తంగా గుర్తింపు పొందినవారని స్టీరింగ్ కమిటీ సభ్యులు చిలక బత్తిని కనకయ్య తెలియజేశారు. దళిత జాతి చైతన్యం కోసం వారి హక్కుల కోసం సన్మాన గ్రహీతలు ఎల్లప్పుడూ పాటుపడుతుంటారని రిటైర్డ్ లెక్చరర్ సుఖ భోగి కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పిల్లి విజయ్ పాల్ మరియు అనేక మండలాల నుండి మండల స్థాయి నాయకులు, పూర్తి జిల్లా కార్యవర్గం హాజరై సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేసి దళితులలో స్ఫూర్తిని నింపారు.

# మహనీయుల స్ఫూర్తితో పనిచేయాలి

## పనిచేయాలి...భూక్య



కొణిజర్ల,సూర్య (మేజర్ న్యూస్)... పేద ప్రజల అభ్యున్నత కోసం పోరాడి అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో పనిచేయాలని వైరా నియోజకవర్గ నాయకులు భూక్య వీరభద్రం నాయక్ కార్యకర్తలకు సూచించారు. మండలంలోని తనికెళ్ల గ్రామానికి చెందిన స్వర్గీయ యాస. లక్ష్మీనారాయణ,పెదమల్ల. అప్పారావు ల వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.పలువురు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో భూక్య.వీరభద్రం,బొంతు.రాంబాబు మాట్లాడు తూ...లక్ష్మీనారాయణ,అప్పారావు పార్టీ బలోపేతానికి గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణానికి కీలక పాత్ర పోషించారని పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడి చనిపోయిన కాని ఇప్పటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.నీతి నిజాయితీకి తావులేకుండా రాజకీయాలు డబ్బు చుట్టూ తిరుగుతున్నాయని ప్రజా సమస్యల పరిష్కరించే ప్రభుత్వానికి ఎప్పుడు మా మద్దతు ఉంటుందని ,జరగబోవు పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మా మద్దతుతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి.కృష్ణ,పివి రావు,ఎస్కె.రంజాన్, అన్నారపు .వెంకటేశ్వర్లు,కొనపర్తి.విష్ణుమూర్తి,మొత్తురి.వెంకటేశ్వర్లు,నారాయణ, యాస.తిలక్,యాస.వెంకటేశ్వర్లు,వేముల.సాంబ,శ్రీను,రామారావు,నర సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం..

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఏన్కూరు.సూర్య మేజర్ న్యూస్:

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమనివైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కోరారు. గురువారం భగవాన్ నాయక్ తండాలో తీన్మార్ మల్లన్న గెలుపును కాంక్షిస్తూ జరిగిన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మల్లన్న గెలుపునకు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనులకు మేలు జరిగిందని గుర్తు చేశారు.ఎన్నికల హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్ అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగియగానే పక్కా గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రైతుల రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని అన్నారు. తాను గెలుపొందిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. పోడు భూముల్లో 5 వేల విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్రకుమార్, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, వేల్పుల నరసింహారావు, శోభన్ నాయక్, సిపిఎం నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఖమ్మం జడ్పీ కార్యాలయంలో గురువారం గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం గౌతమ్ బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ గౌతమ్ బుద్ధుడు రాజరకాన్ని వదిలిపెట్టి బోధి వృక్షం దగ్గర జ్ఞానవంతుడై మానవత్వం సమానత్వం సత్యాన్ని ధర్మాన్ని బోధించి కుల మత అంటరానితనం మూఢాచారాలను వ్యతిరేకించిన ప్రపంచ మానవతా ఆదర్శ మూర్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ అంబేద్కర్ సంఘం నాయకులు సల్లగాని లూర్దు జర్నలిస్టు పాగా యోనా గాదారి బాబు దాసరి శ్రీనివాస్ తెలగమల్ల శ్రీనివాస్ ఎర్రగంగాధర్ తప్పేట భాస్కర్ అమర్లపూడి పేతురు పంజా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం లో రైతులకు సబ్సీడీ పై అందించే విత్తనాలను సద్వినియోగం చేసుకోవాని రాజారాంపేట చైర్మన్ దీరవాత్ బాలాజీ సూచించారు.మండలం లోని చెరువుమాధారం గ్రామంలో రాజారాంపేట సోసైటీ ఆధ్వర్యంలో రైతులకు జీలుగులు,జనుములు ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతుల సౌకర్యార్థం సబ్సీడీ పై అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు,ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకుని సోసైటీ కి రావాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం అన్ని అందుబాటులో విత్తనాలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.రైతులు ప్రవేట్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సోసైటీ సీఈవో రామకోటేశ్వరరావు,సిబ్బంది కె.నరేష్.గోపి,రాము,సొసైటీ డైరెక్టర్లు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వేణుగోపాల్ రెడ్డి తల్లి మృతికి ఎంపీ నామ సంతాపం - నివాళి





**ఖమ్మం, మే 23 :సూర్య మేజర్ న్యూస్**

ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు రెడ్డిపాలెం లో గురువారం మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తల్లి మోదుగుల ఆదిలక్ష్మీ దశ దిన కర్మ జరగగా, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని, ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి , ఘనంగా నివాలర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, దైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని దైవాన్ని ప్రార్థించా రు నామ..

# నకిలీ విత్తనాల పట్ల అప్రమతంగా ఉండాలి

### - మండల వ్యవసాయాధికారి అరుణకుమారి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి అరుణకుమారి సూచించారు.మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు నకిలీ విత్తనాలు విక్రయించే వారు ఇంటింటికి వచ్చి గుడ్డ సంచులలో కానీ నకిలీ లేబుల్ తో ఉన్న ప్యాకెట్లను అమ్మే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాంటి వారి వద్ద ఎట్టి పరిస్థితులలో తీసుకోవద్దని సూచించారు.లైసెన్స్ కలిగిన డీలర్ నుంచి మాత్రమే విత్తనాలను తీసుకోవాలని సూచించారు.పంట కాలం పూర్తైయ్యే వరకు బిల్లులను జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు.గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.లోతు దుక్కులు చేయటం వలన భూమి లోపల పొరలో ఉన్న పురుగుల యెక్క గుడ్లు లార్వాలను నశింప చేయవచ్చునని తెలిపారు. అదేవిధంగా జనుము జీలుగులు పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట పైర్ల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.పంట అవశేషాలను తగలబెట్టడం వలన జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ అధికారులు దుర్గ భవాని,అవినాష్,ఉదయ్ కిరణ్,రామకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### -జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యా శాఖాధికారి కె.రవిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రం ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... జిల్లాలోని శుక్రవారం నుంచి జూన్ 3 వరకు ఇంటర్ మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.మొత్తం 42 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ మెదటి సంవత్సరం 10,300 మంది,ద్వితీయ సంవత్సరం 4,500 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఫస్ట్ విద్యార్థులకు,మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షకేంద్రాల వద్ద తగిన ఏర్పాటు చేసినటు పేర్కోన్నారు.ప్రతీ కేంద్రంలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ - 3, సిట్టింగ్ కార్డు - 2, పోలీసు బందువస్తు వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలని సూచించారు. పరీక్షలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ సమయంతో ముందుకు సాగాలని సూచించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టు బద్రుల బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ అధ్యక్షుడు పంపి సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం ఎర్రుపాలెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బ్యాలెట్ నమూనా పత్రాన్ని విడుదల చేశారు. శాసన మండలలో ప్రశ్నించే గొంతు ఏనుగుల రాకేష్ రెడ్డి అని ,బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శీలం కవిత, వైస్ ఎంపీపీ సురమనేని రామకోటయ్య, ఎంపిటీసీలు సగ్గుర్తి కిషోర్,కృష్ణారావు,కొండేపాటి సాంబశివరావు,మందడపు చిన్నబాబు ,ఇనపనూరు భాస్కరరావు, గద్దల శ్రీనివాసరావు,పల్లె కంటి సుబ్బయ్య,శ్రీనివాసరాజు తదితరులు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీలో రాకేష్ రెడ్డిని గెలిపించండి...పోట్ల



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

పట్టభద్రుల ఎం ఎల్ సి గా పోటీచేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల.రాకేష్ రెడ్డిని గెలిపించాలని ఆపార్టీమండల కమిటీ పిలుప ునిచ్చారు.ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ నెల 27 న జరగబోవు పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై గ్రామాలలో అవగాహన చేసేం దుకు కార్య కర్తలకు సందర్భంగా జిల్లా నాయకులు పోట్ల.శ్రీను పలుసు చనలు చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విద్యావం తుడు,ప్రజాసమస్యలపై అవగాహన ఉన్నవారని ఆయన్ను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుక అవుతాడని పట్టభద్రుల ఆలోచన చేసి మీ అమూ ల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపి ంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లానాయకులు దేరం గుల.బ్రమ్మం, పొగుల.శ్రీను,కిలారు. మాధవరావు,ద ిడిపిన్ని. రామా రావు, బాబులాల్,చిన్నపుల్లయ్య,పాసంగులపాటి. శ్రీను,ఖాదర్ బాబు, రమేష్,లకవత్. ప్రకాష్,అడ్డంకి.చిరంజీవి, సురేష్,కొణిజర్ల మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు,పట్టభద్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న భారీ విజయానికి అంతా కృషి చేయాలి

## -కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో రఘురాం రెడ్డి పిలుపు
## -మార్పు ఆవశ్యకతను వివరిద్దాం: ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్









**ఖమ్మం ,సూర్య బ్యూరో:**

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని, ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యా ంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని అన్నారు. ప్రతి గ్రామంలో కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పట్టభద్రుల ఓట్లు అభ్యర్థించాలని కోరారు.

**పట్టభద్రుల వద్దకే మనం: రఘునాథ్ యాదవ్**

గ్రామ గ్రామాన పట్టభద్రుల వద్దకు వెళ్లి.. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాల్సిన ఆవశ్యకత వివరిద్దామని ఎమ్మెల్సీ ఎన్నికల పాలేరు నియోజకవర్గ ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, పట్టభద్రుల వాణి వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జెడ్పీటీసి బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, కాంగ్రెస్ రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, మద్ది మల్లారెడ్డి, రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూం పరిశీలించిన రఘురాం రెడ్డి



**ఖమ్మం సూర్య రూరల్:**

మండలంలోని పొన్నేకల్ వద్దగల కిట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంను కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గురువారం పరిశీలించారు.

సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకున్నారు. రఘురాం రెడ్డి వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ప్రధాన ఎలక్షన్ ఏజెంట్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, నరాల నరేష్ ఉన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలలో తీన్మార్ మల్లన్నని గెలిపించండి

## -ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం, నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిశోర్ అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎమ్మెల్సీ ఎన్నికల మధిర ఇంచార్జి, ఖమ్మం పట్టణ అధ్యక్షులు ఎస్ కే జావిద్ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తీన్మార్ మల్లన్నను మండలికి పంపిస్తే నిరుద్యోగ యువతీ, యువకులకు అండగా నిలబడి సమస్యను పరిష్కార దిశగా ఆలోచించగల దిటైన నాయకత్వం కలిగిన నాయకుడు మన మల్లన్న అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడిల పరిపాలనకు వ్యతిరేకంగా కెసిఆర్, కేటీఆర్ లను ముచ్చమటలు పట్టించి గడియ తలుపులు బద్దలు కొట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఎక్కుపెట్టిన నాయకుడు మన తీన్మార్ మల్లన్న అని అలాంటి నాయకత్వం కలిగిన నాయకుడని చట్టసభలకు పంపించి మన గొంతుకను వినిపించుకుందాం అన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దార బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, యన్నం కోటేశ్వరరావు, మువ్వ వెంకయ్య బాబు, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, తలుపు వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (23) :**

ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘము కల్లూరు నందు జీలుగు విత్తనాలు రాయితీ పై జిల్లా వ్యవసాయాదికారిణి యం ,విజయ నిర్మల పంపిణి కార్యక్రమం ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దయచేసి రైతులు ఎవ్వరు కూడా పంట అవశేషాలను కాల్చ వద్దని, తెలిపారు. కాల్చడం వలన భూమిలో మేలు చేసే సూక్ష్మ జీవులు నశించిపోతాయని పర్యావరనానికి హాని జరుగుతుందని తెలియజేశారు.విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ,గ్రామాల్లో రాత్రి కి రాత్రి వచ్చి విక్రయించే నఖిలీ యంవిక్రయ దారులనుండి ఎట్టి పరిస్తుతుల్లో కొనుగోలు చేయరాదని ,కొనుగోలు చేసిన దుకాణం నుండి , రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని ,రసీదు పై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం పేరు, లాట్ నెంబర్, గడువు తేదీ ఉండేలా చూడాలని,లూస్ గా ఉన్న సంచులు పగిలిన ప్యాకెట్ డబ్బాలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని కానుకలు ఎరగా చూపి రైతులను ఆకట్టుకోదలచిన కంపెనీ లను నమ్మి మోసపోవద్దని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఏడీఏయు,నరసింహారావు , ఎంఎఏ ఓ యం ,రూప , సీఈఓ బి శ్రీనివాసరావు, ఏ ఈ ఓ లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పాల్గొన్నారు.

# అమలోద్భవి మాత దేవాలయం ప్రారంభించిన ఖమ్మం పిఠాధిపతులు పాల్ మైపన్,సగిలి ప్రకాష్



**వైరా.సూర్యమేజర్ న్యూస్:u**

వైరా మునిసిపాలిటీ సోమవరం గ్రామంలో నూతనంగా పునర్నిర్మాణం చేపట్టిన అమలో ద్భవి మాత దేవాలయాన్ని ఖమ్మం పీఠాధిపతులు బిషప్ సగిలి ప్రకాశం విశ్రాంతి పీఠాధి పతులు డాక్టర్ పాల్ మైపన్ ప్రారంభించారు ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు ప్రారంభ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఖమ్మం పీఠాధిపతులు డాక్టర్ పాల్ మైపన్ సగిలి ప్రకాశం మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు క్రీస్తు జీవితాన్ని ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు క్రీస్తును అనునిత్యం తలుచుకునేందుకు ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి శుభ పరిణామం అని అన్నారు తమ సంపాదనలో కొంత భాగాన్ని సేవకు ఖర్చు చేయాలని పేదవారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు ప్రార్థన మందిరాలు శాంతిని నెలకొల్పుతాయని అన్నారు ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరై ప్రార్థన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం విశ్రాంతి పీఠాధిపతులు పాల్ మైపన్, ఖమ్మం పీఠాధిపతులు, సగిలి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఏదినూరి సీతారాములు,పమ్మి అశోక్ పొదిలి హరినాథ్ కొల్లి రమేష్, గొల్లపూడి కృష్ణారావు, మేడిశెట్టి కృష్ణ,జవాజీ నాగరాజు కమిటీ నిర్వాహకులు నంద్రు నాగరాజు, ఇండ్ల పుల్లయ్య తాటికొండ రాంబాబు,ఎన్ గోపి, కర్రీ నాగభూషణం ఇండ్ల సురేష్, ఇండ్ల బాబు, ఆది ఆనందరావు, స్థానికులు భక్తులు పాల్గొన్నారు.